ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 18 జనవరి, 2025 | పేజీలు : 06

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**ప్రజాపక్షం/ హనుమకొండ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ఇండ్ల వద్ద సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన వారి అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే అధికారులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండల ముద్దుబిడ్డ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను మకర సంక్రాంతి పురస్కరించుకొని వేలేరు మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభం, గుమ్మడి కాయతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని వేద ఆశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మై విరాజిల్లుతూ వేలేర్ మండల ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రజలందరిని చల్లగా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చాడ సరిత, బి ఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారుల ఎంపిక...

# పారదర్శకంగా జరగాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/ కాటారం:** రైతు భరోసా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కటారం మండలంలోని కొత్తపల్లి మేడిపల్లి గ్రామపంచాయితీల్లో జరుగుతున్న రైతు భరోసా రేషన్ కార్డు ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వేపై పాటించాల్సిన నిబందనలను జిల్లా కలెక్టర్ వివరించారు.తెలంగాణ ప్రభుత్వం సాగు చేసుకునే రైతులకు రైతుకే భరోసా అందుతుందని అర్హత గల వారికే రేషన్ కార్డు అందే విధంగా పారదర్శకంగా ఎంపిక చేసి అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి బాబు, డిప్యూటీ తహసీల్దార్ మార్క రాం మోహన్ గౌడ్, మండల పంచాయితీ అధికారి వీర స్వామి ,వ్యవసాయ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను

# గ్రామసభల్లో ఎండగట్టాలి

### అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలి

### బిఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామసభల్లో ఎండగొట్టాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజక వర్గ బిఆర్ఎస్ శ్రేణులతో హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అ ధికారంలోకి వచ్చి 13 నెలల్లో ప్రజలకు మోసం చేస్తుందని, ఇప్పటికే ఆరుగ్యారంటీలను అటకెక్కించిందన్నారు. ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డు లు, ఇండ్ల విషయంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. గ్రామాల్లో వీటిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఈ గ్రామ సభల్లో పార్టీ శ్రేణులు పాల్గొని నిజమైన అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు ఇచ్చినహామీలపై నిలదీయాలన్నారు. ఆత్మీ య భరోసా పేరుమీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఆత్మీయ భరోసా పథకంలో కోతలు లేకుండ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజిఎస్ కార్డులుంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మంది ఉపాధి హామీకూలీలుఉంటే ప్ర భుత్వం తెచ్చిన నిబంధనంతో 75వేల మందికి వర్తిస్తుందన్నారు. మిగత లక్ష 25వేల

తరువాయి 2లో

# మత్తు పదార్థాల నుంచి విద్యార్థులను కాపాడాలి



## అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ఎక్సైజ్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్ పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించనట్లు తెలితే వారికి డి అడిక్షన్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇప్పించాలని విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిఆర్‌బి డిఎస్‌పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డిఎస్‌పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటిండెంట్ మహేష్ బాబు, డిఈఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో 'వేల గొంతులు లక్ష డప్పుల' సన్నాహక భారీ ప్రదర్శన

## ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు పుట్ట రవి మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ



ప్రజాపక్షం/హసన్ పర్తి : ఈ నెల 20న హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి రాజరపు భిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శనకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట రవి మాదిగ, గద్దల సుకుమార్ మాదిగలు మాట్లాడుతూ ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు.అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థపరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులే వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ ,మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ , పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని ,వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలిపోవద్దని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి , అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తున్న డాక్టర్ పృథ్వీ రాజ్ యాదవ్, విమలక్క,తెలంగాణ విఠల్ ,ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్లగొండ గద్దర్, మొదలగు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు.వారి నిబద్ధత చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దాన్ని జయప్రదం చేయడం కోసమే ఈ నెల 20 న హనుమకొండలో వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ,గౌరవ అతిథులుగా ఎస్టీ,బీసీ, ఓసి, మైనార్టీ,ఎస్సీ కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దతుగా వచ్చిన కాంగ్రెస్ ,బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, టిఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల. బిక్షపతి మాదిగ, బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ మారపల్లి .చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లేష్ మాదిగ, హసన్ పర్తి మాజీ సర్పంచ్ పుల్ల. రవీందర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను. రవీందర్ మాదిగ, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బోడ. యుగంధర్ మాదిగ, హసన్ పర్తి మండల మాజీ అధ్యక్షులు రేణికుంట్ల.దుర్గాప్రసాద్, డప్పు కళాకారుల బృందం జిల్లా నాయకులు కే తపాక మైపాల్ బృందం మాదిగ, బి ఆర్ఎస్ నాయకులు చాతల్ల. వేణుగోపాల్ మాదిగ, మేక.సదానందం మాదిగ, దామర సాగర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 20న వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహక మహా ప్రదర్శన

## ప్రముఖ కవి రచయిత మిట్టపల్లి సురేందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హరిత కాకతీయలో శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ నేతృత్వంలో అన్ని కుల సంఘాలు ప్రజాల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహాల వరకు మహా ర్యాలీ ప్రదర్శన ఉంది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ విచ్చే స్తున్నారు. కావున కుల సంఘాల నాయకులు సంఘాల నాయకులు అధిక సంఖ్యలో వచ్చి మహా ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై హైదరాబాదులో జరిగే ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి అతిథులుగా మిట్టపల్లి సురేందర్ కవి రచయిత, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ , ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని,వర్గీకరణ చేస్తే విజయోత్సవం లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండయాత్ర చూపిస్తామన్నారు. ఎస్సీలలో ఉన్నటువంటి అన్ని కులాల ప్రజలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన సమాన వాటా దక్కాలనే ప్రధాన ధ్యేయంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నామని గౌరవ సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని అదేవిధంగా మాలల కుట్రల్ని తిప్పి కొట్టేందుకు ప్రతి మాదిగ్గ బిడ్డ డప్పు సంకనేసుకుని ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ మీద దేశవ్యాప్తంగా వేసిన కమీషన్లు, కమిటీలు వర్గీకరణకు సానుకూలంగా ప్రభుత్వాలకు నివేదికల సమర్పించాయని ఆయా పార్టీలు మేనిఫెస్టోలో కూడా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని అయినా కూడా కొంతమంది స్వార్థ మాల రాజకీయ నాయకులు వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలు వర్గీకరణ ఉద్యమానికి బాసటగా నిలిచాయన్నారు. లక్షల కోట్లు సంపాదించిన గడ్డం వివేక్ కుటుంబం రాజకీయ రూపంలో ఆగస్టు 1 తేదిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు కాకుండా వర్గీకరణ జరగకుండా సామాజిక న్యాయానికి అడ్డుపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వ్యక్తి గతంగా వర్గీకరణకు సానుకూలంగా ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అడ్డుపడుతున్నాడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కలలు కన్న రిజర్వేషన్ల సమాన పంపిణీయే వర్గీకరణ ఉద్యమం అన్నారు, ఇన్ని ఏళ్ళుగా రిజర్వేషన్ల ఫలాలను మాల సామాజిక వర్గం వారే వారి జనాభాకు మించి లబ్ది పొందుతున్నారన్నారు, వర్గీకరణ ఉద్యమం ఎవరికి వ్యతిరేకం కాదన్నారు. ఎమ్మార్పీఎస్ సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పోరటం చేస్తుందన్నారు. మాదిగ, ఉపకులాల విద్యార్థులకు విద్య ఉద్యోగ అవకాశాలు రావాలంటే జీవితాలు బాగుపడాలంటే వర్గీకరణ జరగాలని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తానని చేయకుండా మాట తప్పి ముందుకెళ్తుందని తక్షణమే వర్గీకరణ చేయాలని అదేవిధంగా వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను అడ్డుకునేందుకు భూమి ఆకాశం దద్దరిల్లేలా మాదిగల మండే గుండె చప్పుడును ప్రపంచానికి తెలియజేసేందుకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ బొచ్చు తిరుపతి మాదిగ గోపు జయపాల్ రెడ్డి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మేకల కేదార్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బైరపాక జయకర్ బార్ కౌన్సిలింగ్ సభ్యులు, వీరదాసు వెంకటరత్నం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, నీలా శ్రీధర్ రావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తండారి మోహన్, వేల్పుల సూరన్న కాపు, బుట్టి శ్యామ్ జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, రామచంద్రయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామసభల్లో ఎండగట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

మందికూలీల సంగతి ఏంటన్నారు. వీరంత కూలీ పనికి నిరుపేదలు ఎస్సీ,ఎస్టీ బిసి రైతులు ఎక్కువగా ఉంటారన్నారు. గుంట భూమిఉన్న రైతులకు ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని చెప్పటం ప్రభుత్వం చెప్పటం దురదృష్టకరమన్నారు.ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు ఈ పథకం వర్తించాలని గ్రామసభలో నిలదీయాలన్నారు. అనారోగ్య సమస్యలతో ఇతర సమస్యలు 60 ఏండ్లు నిండిన రైతుకు పనిగి వెళ్లని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరన్నారు. రైతుకూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలన్నారు. రైతుబంధు 15వేలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు 12 వేలు ఇస్తామనటంపై నిలదీయాలన్నారు. అర్హులందరికి రైతుభరోసా చెల్లించాలన్నారు. అర్హులందరికి ఇందిరమ్మ పథకం, రేషన్‌కార్డులు వర్తింప చేయాలన్నారు. గ్రామసభల్లో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని ప్రజల వైపు నిలబడాలన్నారు. నిజమైన అర్హులైన పెదలందరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

# మానుకోట జైత్రయాత్రను జయప్రదం చేయండి

## టియుఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి భద్రయ్య



ప్రజాపక్షం/వెంకటాపూర్ : ఈ నెల 19 న మానుకోటలో జరుగు తెలంగాణ ఉద్యమ కారుల జైత్రయాత్ర ను జయప్రదం చేయాలని టియుఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాలయాపన చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి యేడాది గడిచిన 250 గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి మనసు రావడం లేదని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు తిరిగి తమ హక్కుల కోసం మరో పోరాటం చేయాల్సి రావడం విచారకరమని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అందరు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ప్రముఖ పుణ్య క్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు ఉత్తర ద్వారం గుండా వెళ్లి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. దర్శనం ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేదాశీర్వచన మండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని ట్రాక్టర్ షోరూమ్స్, కార్ల షోరూంలు, టు వీలర్ షోరూం డీలర్లు, ఓనర్లతో జిల్లా రవాణాధికారి జీవీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు కొనుగోలు చేసే వినియోగదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, సమద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

## ఐకెఎంఎస్‌కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ నాయకులు రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని నూడెమోక్రసీ కార్యాలయంలో ఐకెఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలనికోరుతూ కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విప్లవం ఇరుసుగా కలిగిన నూతన ప్రజాస్వామిక విప్లం విజయవంతం కోసం పోరాడుతూ భావ స్వరూపం కలిగినటువంటి వివిధ విప్లవ రైతాంగ సంఘాల విలీనం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. రెండు వేర్వేరు నిర్మాణాలు కలిగిన ఏఐకేఎంఎస్ సంస్థలు విలీనం కావడానికి ముందుకురావడం సుభపరిణామమన్నారు. ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యంలో నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమానికి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కోటేశ్వర్‌రావు, మామిడాల భిక్షపతి ప్రధాన వక్తలుగా, ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య హాజరై ప్రసంగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మాడ అశోక్, గుగులోతు భద్రాజి, రమేష్, బీమగాని మల్లయ్య, సూరయ్య, ఆకుతోట రాజు, చిరంజీవి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, పీవైఎల్ జిల్లా నాయకులు రంజిత్, పిడిఎస్‌యూ నాయకులు అజయ్, ఐఎఫ్‌టీయూ నాయకులు అశోక్, వేముల వెంకన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేందర్‌కు డాక్టరేట్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్ పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట పరిధిలోని కాకతీయ ఉంఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్‌గా పనిచేస్తున్న నాగనూరి రాజేందర్‌కు పిహెచ్‌డి డిగ్రీ సాధించారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్శిటీ నుం డి పీహెచ్‌డీ డిగ్రీని పొందారని కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగనూరి రాజేందర్ పిహెచ్‌డి పరిశోధనల థీసిస్‌ను తన పిహెచ్‌డి థీసిస్‌ను "యెన్ ఎఫెక్టివ్ అడాప్టివ్ గ్రాన్యులర్ స్టాటిస్టికల్ మెథడ్ అండ్ సెమాంటిక్ లీనియర్ ఆల్జిబ్రాయిక్ బేస్డ్ డైమెన్షియాలిటీ రిడక్షన్ మెథడ్ ఫర్ హై డైమెన్షనల్ డేటా" అనే అంశంపై సమర్పించారని తెలిపారు. అతను హైదరాబాద్, సిబిఐటి,లోని ఇన్ఫర్మేషన్ టెక్నాల జీ విభాగం, ప్రొఫెసర్ ఎం. వేణుగోపాల చారి సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారు. అతని పరిశోధన పని శాటిలైట్ ఇమేజెస్ వర్గీకరణ, వార్తల డేటా వర్గీకరణ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డేటా వర్గీకరణకు వర్తిస్తుంది. ఈ విశేషమైన పరిశోధనలు డేటా వినియోగానికి సంబంధించిన ప్రమాదాన్ని తగ్గించడానికి అత్యంత లక్ష్యంగా ఉంది అని సగర్వంగా తెలిపారు. పరిశోధనా ప్రయాణంలో అతను ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికల లో 2 సాంకేతిక పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీ కాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యంయల్ ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు నాగనూరి రాజేందర్‌ని శుభాకాక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్, హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఐటి, ప్రో సెంథిల్ మురుగన్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు. కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఐటి, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ బి. కిరణ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల నాగనూరి రాజేందర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# రుణమాఫీ కోసం రైతన్న ఎదురుచూపు...?

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 13 నెలలు గడిచినప్పటికి పూర్తిస్థాయి రుణమాఫీ జరగలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ జరగలేదని చెప్పుకోవడమే తప్ప కమలాపూర్ మండలంలోని యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కేడీసిసి, ఇతర బ్యాంకులలో అన్ని గ్రామాలకు చెందిన సుమారు 1500 మంది రైతులకు రెండు లక్షల లోపు రుణం తీసుకున్న రైతులకు రైతు రుణమాఫీ చేయలేదని కొందరు రైతులు స్పష్టం చేస్తున్నారు. దీంతో పలువురు రైతులు ఆవేదనతో కృంగిపోతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీతో పంట పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చుకోవచ్చని ఆశపడితే కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీరే మిగిల్చిందని పలువురు రైతులు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని చెప్పడం తప్ప చేసింది ఏమి లేదని రైతులంటున్నారు. ప్రభుత్వంతో కయ్యం పెట్టుకోవడం కాదు...?? ప్రజలకు కావాల్సిన అవసరాలను ప్రతిపక్షంలో ఉన్నా తీర్చాల్సిన నాయకుడే ప్రజా నాయకుడు అవుతాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ తీసుకోని కమలాపూర్ మండల రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# 18న ములుగు జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

## వేయి గొంతులు లక్ష డప్పుల సన్నాహక సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన కొరకు ఈ నెల 18న ములుగు జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ సన్నాహక సభకు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారు. ఈ సభ కోసం ములుగు జిల్లా గ్రామాలలో ఉన్న మాదిగలను చైతన్యపరుస్తూ ఏకం చేసే పనిలో భాగంగా జాతీయ నాయకులు ఛత్తీస్‌గడ్ ఇన్‌చార్జి ఇరుగు పైడి మాదిగ, రాష్ట్ర కళా నాయకులు గోల్కొండ బుచ్చన్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు జిల్లా అధ్యక్షులు రేలా కుమార్, బిసి కళా నాయకులు రాగుల శంకర్ పటేల్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో కళానాయకుడు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి ఘట్టానికి చేరుకున్న క్రమంలో మాదిగ మాదిగేతర కులాల హక్కులు, సమాన వాటా కోసం జరిగే ఆత్మగౌరవ పోరాటానికి ప్రతి మాదిగ బిడ్డ రాజకీయాలకు అతీతంగా కదలి రావాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు ఇనుముల సుధాకర్, జన్నె భిక్షపతి, సాంబయ్య, పురుషోత్తం, జీవన్, కవ్వంపల్లి సంజీవయ్య, ప్రభాకర్, కవ్వంపల్లి అనిల్‌కుమార్, చుంచు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 20 నుంచి సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఈనెల 20 నుండి 24వరకూ జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు అలెంకో వారి సహకారంతో సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం ఏర్పాటుచేసినట్లు మహబూబాబాద్ జిల్లా సంక్షేమ శాఖవ అధికారి ధనమ్మ తెలిపారు. ఈనెల 20న మహబూబాబాద్ గిరిజన భవనం, 21న మరిపెడ ఇండోర్‌స్టేడియం, 22న డోర్నకల్ లో రత్నం ఇంజనీరింగ్ హౌస్ ప్రక్కన 23న తొర్రూర్ రైతు వేదిక, 24న కొత్తగూడ రైతువేదిక నందు ఈ శిభిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్దులు అవసరమైన సహాయ ఉపకరనాలు బ్యాటరీ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్,ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, అంధుల చేతిక్రలు, వాకింగ్ స్టిక్స్ తదితర ఉపకరణాలు ఎంపిక శిభిరం నిర్వహిస్తున్నట్లు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈ శిభిరానికి హాజరయ్యేవారు తమ వెంట యుడిఐడి కార్డు, సదరమ్ మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్/ఆదాయం, పాస్‌పోర్ట్ సైటజ్ ఫోటోలు రెండు, యుడిఐడి కార్డు లేనివారు యుడిఐడి పోర్టల్‌లో పేరు నమోదు చేసుకుని జిరాక్స్ ప్రతిని తెచ్చుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం.ధనమ్మ తెలిపారు. వివరాలకు 9133415312, 9177260816 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# వికలాంగుడికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నెక్కొండ:** పీజీ ఉన్నత వి ద్య చదువుకోవడానికి కళాశాలలో సీటు వచ్చి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న నర్సంపేటకు చెందిన రాజేంద ర్ అనే వికలాంగుడు స్థానిక శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి వద్దకు ఆర్థిక సహాయం కోసం వచ్చాడు. అక్కడే ఉన్న శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్ రె డ్డి విషయం తెలుసుకొని 12000రూపాయల ఆర్థిక సహాయం వికలాంగ విద్యార్థి అయిన రాజేందర్ కు అందించాడు. దీంతో అక్కడ ఉన్న నియోజకవర్గంలోని పలు గ్రామాల మండలాల కాంగ్రెస్ నాయకులు తండ్రి బాటలోనే తనయుడు పయనిస్తున్నాడు అనడానికి ఇది ఒక నిదర్శనం మని దొంతి రాజకీయ వారసుడిగా త్వరలో నిలుస్తాడనే ఆశాభావాన్ని పార్టీ శ్రేణులు వ్యక్తం చేశారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారాయి నిర్మూలన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం వెంకటాపూర్ పోలీస్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ భూపాలపల్లి, ములుగు ఎక్సైజ్ సంయుక్తంగా వెంకటాపూర్ మండలంలోని మల్లయ్యపల్లి దాడులు నిర్వహించినట్లు ములుగు ఎక్సైజ్ సిఐ సుధీర్ కుమార్ తెలిపారు. ఈ దాడులు 1200 లీటర్ల పులియబెట్టిన పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిఐ రాజసమ్మయ్య, ములుగు ఎక్సైజ్ ఎస్ఐ పి లింగయ్య, వెంకటాపూర్ పోలీస్ ఎస్ఐ జక్కుల సతీష్, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశు సంతతి పెరగాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామాలలో ఆరోగ్యమైన పశు సంతతి పెరగాలని ప్రభుత్వం ఉచితంగా పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు చేయాలని, ఆదేశించిందని ప్రభుత్వం ఆదేశాలతో గ్రామాలలోని పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు చేస్తున్నామని, వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో నెక్కొండ పశు వైద్య అధికారిని డాక్టర్ మమత అన్నారు. ఈ శిబిరంలో 70 పశువులు రాగా 28 ఎదకు రాని పశువులు 10 దూడలకు నట్టల నివారణ, మందులు సరఫరా చేయని అయిందని, ఆరు పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు చేశామని అలాగే మూడు గేదెలకు చూడి పరీక్షలు జరిపామని 14 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగిందని డాక్టర్ తెలిపారు. ఈ పశు వైద్య శిబిరంలో మానుకోట ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ రఘువీర్, గోపాలమిత్రులు రావుల రాజు, రామరాజు, బిక్షపతి, గ్రామంలోని పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు అవసరం

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావాల్సిన అవసరముందని ,ఆ దిశగా సంగారెడ్డిలో జరగబోయే సీపిఐ (ఎం) 4వ మహాసభల్లో సమర శీల పోరాట కర్తవ్యాలను రూపొందించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కరాములు జ్యోతితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరయ్య బీఆర్ఎస్ తొమ్మిదిన్న రేళ్ల ,బిజేపి పదేళ్ల కాంగ్రెస్ 13 నెలలు పాలించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూశాయని ఏనాడు వారిని ప్రజలుగా గుర్తించలేదన్నారు. ప్రజల జీవితాల్లో పెను మార్పులు తీసుకొచ్చేందుకు దోహదపడే ఏ ఒక్క మంచి నిర్ణయం పథకాలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటి 30 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ ఘోరంగా విఫలమైందన్నారు. పైగా కేంద్రంలోని ప్రధాన మంత్రి మోడీ మాత్రం రోజుకు రూ. 178 రూపాయల వేతనం సరిపోతుందంటూ జివో జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఏలాంటి ఆర్థిక భారం పడకపోయినా కార్పోరేట్లు ,పెట్టుబడిదారుల లాబాల కోసం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి ఇష్టపడట్లేదన్నారు. ఎన్నికల ముందు కౌలు రైతులకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పైసా సాయం చేయలేదన్నారు. కౌలు రైతులకు కనీసం గుర్తింపు కార్డుల్ని కూడా ఇవ్వలేదన్నారు. గ్రామీణ పేదలకు వంద రోజుల పని దినాలు గ్యారంటీ చూపడం లోనూ వైపల్యమయిందన్నారు. ధరలు ఆకాశనంటినా ప్రభుత్వాలకు పట్టించుకొనలేదన్నారు. రాష్ట్రంలో లక్ష కుటుంబాలు,సొంతిళ్లు లేక గుడిసెలేసుకొని పోరాడితే వారికి స్థలం ,ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇందిరమ్మ, ఇళ్లు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రదాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్లంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయడం తప్ప ఏ ఒక్క పేదకు ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. విద్య ,వైద్యం, కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల పేద ,మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షల మారాయన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో 3 లక్షల వరకు ఉద్యోగాల ఖాళీలున్నాయని జాబ్ క్యాలెండర్ మెక్కుబడిగా తప్ప చిత్తశుద్ధి లేదన్నారు. ఈ పార్ములా కేసును విచారించి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ కేసు చుట్టి రాజకీయాలను తిప్పడం వల్ల ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారన్నారు.

**మహాసభలకు విస్తృత ఏర్పాట్లు చుక్కరాములు**

సంగారెడ్డిలో తొలిసారి నిర్వహించునున్న సీపీఐ ఎం రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆహ్వాన సంఘం చైర్మన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. వెయ్యి మంది ప్రతినిధులు ,ఆహ్వానితులు, విఐపిల కోసం వసతి భోజనాలు ,బస వంటి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 25 న జరిగే బహిరంగ సభకు సీపీఐఎం పోలీట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారత్, బృందాకరత్, బివీ రాఘవులు, విజయ రాఘవన్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు నాగయ్య బి .వెంకట్, సాయిబాబు, వంటి కీలక నాయకులు పాల్గొంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఎం.అడివయ్య పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...

## ✻ జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌ః** వాహనదారులు ట్రాఫిక్,రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్‌రావు తెలిపారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ జిల్లా కార్యాలయంలో డిసిఎం,ఆటో,క్యాబ్ డ్రైవర్లకు బిపి,సుగర్,కంటి పరీక్షలు,జనరల్ చెకప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్‌రావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి డ్రైవరలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని,వాహనదారులు ట్రాఫిక్,రోడ్డు నిబంధనలు పాటించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మానవ తప్పిదం,అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,తగు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ శంకర్‌నారాయణ,ఎఎంవిఐ శ్రీకాంత్‌రెడ్డి,నేహ,ఎఐ నజీర్,కానిస్టేబుల్లు రవీందర్,విక్టోరియా,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పట్టణంలో 1980 సంవత్సర పదవతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు మిత్ర మండలి అధ్వర్యంలోస్థానిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు 11వేల విలువగల పరీక్షల సామాగ్రిని 110 మంది విద్యార్థులకు పంపిని చేశారు. ఈ సందర్భంగా మిత్ర మండలి సభ్యులు మాట్లాడుతూ మేము చదుకున్న పాఠశాలకు ఎదైన సహకారం అందించాలనే సంకల్పంతోనే ఈ లాంటి స్వచ్చంద కార్యక్రమాలను చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు వాసుదేవ రెడ్డి, వెంకటయ్య, కృతజ్ఞలు తెలిపారు. మిత్ర మండలి అధ్యక్షుడు బూట్లరాజమల్లయ్య, ఉపాద్యాక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఐలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి దోడ్లశ్రీనివాస్, సభ్యులు జి మహేందర్,శ్రీనివాస్‌గౌడు, జి రాజెంద్రప్రసాద్, మోరచంద్ర శేఖర్, నూతి రాజేశం, వెంకటరమణరెడ్డి, భాస్కర్‌రెడ్డితదితరులు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ కమిటి సమావేశాల్లో లబ్దిదారులు అందరు పాల్గోనాలి

**ప్రజాపక్షం హుస్నాబాద్:**ఇందిర్మ కమీటి లబ్దిదారుల సమావేశంలోల లబ్దిదారులు అందరు పాల్గోన్నాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అకుల రజితవెంకన్నలబ్దిదారులను కొరారు. శుక్రవారం మున్సిపల్ భవనంలోల ఏర్పటు చేసిన అత్యవసర సమావేశం ఏర్పటు చేశారు ఈ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, రేషన్ కార్డుల మంజూరు,అర్హులైన వారి ఎంపిక అందరు సహఖరించాని అమె కొరారు. ఈ సమావేశంలో కమీషనర్, మల్లికార్జున్, వైస్ చైర్మెన్ అనితరెడ్డి, ఇందిరమ్మ కమీటి సభ్యులు ,వార్డు అపీసరు కౌన్సిలర్లు,పాల్గోన్నారు.

# మృతుల కుటుంబాలను పరామార్శంచిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం హుస్నాబాద్ :** వివిధ కారణలతో గత రెండు రోజుల క్రితం మృతి చెందిన భారతీయ జనతపార్టీ నాయకుల కుటుంబాలను కేంద్ర హోం శాఖ సహయ మంత్రి బండి సంజయ్ బుధవారం బొంగొని లక్ష్మ య్య, చిట్టి గొపాల్ రెడ్డి వారి కుటుంబాలను పరమార్శించి వారి చిత్రపటాలకు పూల మాల వేసి తమ ప్రగాఢ సానుబూతి ప్రకటించి మృతికి గల కారణాలను అడిగితెలుసున్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ చిట్టి గోపాల్‌రెడ్డి నాకు గురువుగా రాజకీల్లో తన వంతు పాత్రను పోశించారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పూర్వపు ప్రచారక్‌గా పనిచేసినారని అన్నారు. అలాగే ఒక జర్నలిస్టుగా తన ప్రతిభను చూపించారని ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపట్టారని , అలాగే వివేకనంద విద్యాలయం స్థాపించి ఎంతో మందికి విద్యనందిన గురువు చనిపోవడం చాలభాదకరమని తీవ్రఅవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొమటిరెడి రాం గోపాల్‌రెడ్డి లక్కిరెడ్డి తిరుమలరెడ్డి, బత్తుల శంకర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ చిట్టి దెవేందర్‌రెడ్డి, రామంచ మహేందర్‌రెడ్డి, అనంతస్వామి, తో పాటు బిజెపి నాయకులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామసభల్లో ఎండగట్టాలి

\- మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామసభల్లో ప్రభుత్వాన్ని ఎండగొట్టాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజక వర్గ బిఆర్ఎస్ శ్రేణులతో హరీష్‌రావు టెలికాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలల్లో ప్రజలకు మోసం చేస్తుందని, ఇప్పటికే ఆరుగ్యారంటీలను అటకెక్కించిందన్నారు. ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇండ్ల విషయంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. గ్రామాల్లో వీటిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఈ గ్రామ సభల్లో పార్టీ శ్రేణులు పాల్గొని నిజమైన అర్హులైనల పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు ఇచ్చి నహామీలపై నిలదీయాలన్నారు. ఆత్మీయ భరోసా పేరుమీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఆత్మీయ భరోసా పథకంలో కోతలు లేకుండ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులుంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో 2లక్షల మంది ఉపాధి హామీకూలీలుఉంటే ప్రభుత్వం తెచ్చిన నిబంధనంతో 75వేల మందికి వర్తిస్తుందన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

## ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మహిళలు ఆర్థికంగా వ్యాపారవెత్తలుగా ఎదగాలని మానకొండూర్ ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో కల్లెపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఎంఎల్ఏ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యాటించి చీలాపూర్‌పల్లి,చీలాపూర్,గుండారం గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు,బెజ్జంకి,పోతారం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణా పనులకు భూమి పూజ చేశారు.అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై పాల్గొన్నారు.ఆలయ చైర్మెన్‌గా జెల్ల ప్రభాకర్ దర్మ కర్తలుగా బర్ల రాజయ్య,బెజుగం విశ్వప్రసాద్,గుబిరె చంద్రయ్య,దోనే శ్యాం,ఐలేని జయ,బోనగిరి ప్రభాకర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బైరి సంతోష్,పులి సంతోష్ గౌడ్,గూడెల్లి శ్రీకాంత్,డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జయదేవ్ ఆర్య,డిపిఎం కరుణాకర్,తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడివో ప్రవీణ్,ఈవో విశ్వనాథ్ శర్మ,ఏపిఎం నరసయ్య,పార్టీ ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని గంగాయిపల్లి ఓంపాజిల్ నగర్ అప్పగారి ఆశ్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బొట్టు నర్సిములు చిష్తి, నాయబ్ దాస్ చిష్తి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఆశ్రమ 43వ ఆరాధనోత్సవాలలో శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంగాయిపల్లి దర్గాలో అత్యంత వైభవంగా ప్రత్యేక ప్రార్తనలు, అత్యంత వైభవంగా ఆరాధనోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే సునీతారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్, పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, మాజీ వైస్ ఎంపీపీ జ్యోతి ఆంజనేయులు, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, చింత స్వామి, సుధాకర్ రెడ్డి, కమ్మరి కృష్ణ, కుక్కల ముత్యాలు, రాసుపల్లి రమేష్, మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉప్పల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :**నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన మైసయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి, శుక్రవారం మృతుని దహన సంస్కారాల కొరకై 5వేల రూపాయలు క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సత్యనారాయణ రెడ్డి,కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, అశోక్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సర్వే చేయాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం గ్రామాలలో చేపడుతున్న సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దొంతి గ్రామంలో చేపడుతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఎంపీఓ తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్మికులకు సరుకుల అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు గ్రామస్థులు తోచిన విధంగా సహాయం చేసి సరుకులు అందజేశారు. కార్మికులకు వేతనాలు రాక వారి పరిస్థితి దృష్ట్యా మానవతా దృక్పతంతో సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, బొందిల శ్రీనివాస్‌గౌడ్, గుల్లయ్యగారి సుదర్శన్, గుల్లయ్యగారి శ్రీనివాస్, శ్రీశైలం, వేణ/, కిషోర్ రెడ్డి, అనీల్‌గౌడ్, పోచాగౌడ్, శ్రీధర్‌గౌడ్, జింక శ్రీకాంత్, జింక వెంకటేశం, సంద్ర సతీశ్, తలారి అశోక్, పిల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

## గుడుంబా పట్టివేత

**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వాజేడు మండలంలోని నిషేధిత గుడుంబా పట్టుకుని పారిపోతున్న వ్యక్తినీ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వాజేడు మండలంలోని ఏడ్జెర్లపల్లి గ్రామం లో గుడుంబా అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో తనికి చేయగా పోలీసు వారిని చూసి గు డుంబా పట్టుకొని పారిపోతున్నా గౌరారపు శ్రీను వెంబడించి పట్టుకొని విచారించగా 8 లీటర్ల గుడుంబా, విలువ 3200 గల గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి

## అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి



**ప్రజాపక్షం/టేకుమట్ల:** అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు , నూతన ఆహార భద్రత కార్డుల జారీపై క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిసిఎస్ఓ శ్రీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న నాలుగు నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకోవాలన్నారు. 23 లోపు గ్రామసభల నిర్వహణ పూర్తి చేయాలని గ్రామ సభ ఆమోదించిన తర్వాత తుది జాబితా ఆన్లైన్లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలు ప్రారంభించాలన్నారు. ఈ సర్వేలో ఎంపీడీవో పనాస అనిత, తహసిల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ సంతోష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏఈఓ భరత్ కుమార్, వినీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నల్ల పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం

### వార్షికోత్సవానికి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలోని పాత తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న శ్రీ శీతల మాత, నల్ల పోచమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దైవ సందేశాన్ని బోధించారు. ఈ వార్షికోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే సునీత రెడ్డిని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెవిటి జగదీష్, దశరథ, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అపరిశుభ్రతకు నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రి



**ప్రజాపక్షం/రేగోడ్:** ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రతకు నిలయంగా మారింది ప్రహరీ గోడ కూలిపోవడంతో పందులు కుక్కలు పశులు తిరుగుతున్నాయని మందుబాబులకు ఆడ్డగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు రేగోడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము 24 గంటల సేవలు అందిస్తున్నారు గర్భిణిలకు బాలింతలకు 102 వాహనంతో పాటు ఇటీవలే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో 108 వాహానాన్ని ఏర్పాటు చేశారు వైద్య సేవలు ఉన్న వసతుల అధ్వానంగా మారింది ఆస్పత్రి భవనం లో మరమ్మతులు చేశారు దీంతో ఆస్పత్రి ప్రాంగణంలోకి పందులు కుక్కలు పశువులు తిరుగుతున్నాయని మందుబులకు అడ్డగా మారిందని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ గోడను ఎత్తును పెంచి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## ఆకాడమిక్ ఇన్స్టెక్టర్‌గా అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణ

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** గిరిజన ఆశ్రమ పాఠశాలలు నారాయణఖేడ్ (బాలురు. బాలికలు) యందు ఆకాడమిక్ ఇన్స్రక్టర్‌గా పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. నారాయణ ఖేడ్ (బాలురు) ఆశ్రమ పాఠశాల యందు (గణితం 1 తెలుగు 1,బయోసైన్స్ 1 నారాయణ ఖేడ్ (బాలికల ) ఆశ్రమ పాఠశాల యందు (గణితం 1,ఇంగ్లీష్ 1) సబ్జెక్టులు భోదించడానికి ఆకాడమిక్ ఇన్స్రక్టర్‌గా పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నారు.

డిగ్రీతో పాటు బి.ఎడ్ ,టెట్, పేపర్ 1,2 ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని ,అనుభవం కలి గిన సైనికులకు మొదటి ప్రాదాన్యత ఇవ్వబడునని మెరిట్ ఆదారంగా ఎంపిక చేయబడునని ,ఆసక్తి గల అభ్యర్థులు తేది 2701 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సంగారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయము నందు సంప్రదించవలెనని కోరుచున్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### మండల కేంద్రంలో పార్టీ జండావిస్కకరణ

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** సిపిఎం రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రం లో పార్టీ జండా ను ఎగురవేసారి. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ మాట్లాడుతూ, జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని, మహాసభల సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని ఆమె అన్నారు. నాలుగు రోజులు పాటు జరిగే మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల పోరాటాలను సమీక్షించి ఫలితాలను చర్చించి గత పోరాట అనుభవాల తో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తారని అన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం కర్తవ్యాలను చర్చించి రూపొందిస్తారని అన్నారు. నాలుగు రోజులు



పాటు జరిగే మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల పోరాటాలను సమీక్షించి ఫలితాలను చర్చించి గత పోరాట అనుభవాల తో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తారని అన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం కర్తవ్యాలను చర్చించి రూపొందిస్తారని అన్నారు. జనవరి 25వ తేదీన జరిగే పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభ బహిరంగ సభకు జిల్లా నుండి అత్యధికంగా కార్మికులు, కర్షకులు, ప్రజలు హాజరై మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు నర్సింహులు,నాయకులు కిషన్ రాజు పాల్గొన్నారు.

## రైతు భరోసా సాగు భూములు గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలం పరిధిలోని మాందాపూర్ సిల్వర్ కైదంపల్లి రెడ్డిపల్లి వెంకట్రావుపేట్ బైరందిబ్బ చేవెళ్ల తదితర గ్రామాలలో శుక్రవారం రైతు భరోసా సర్వే మండల ప్రత్యేక అధికార కరుణాకర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. వారు మాట్లాడుతూ, ఈనెల 16 నుండి 20 తారీకు వరకు సాగు భూముల సర్వే నిర్వహించి ఈనెల 21 నుండి 25 వరకు గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతు భరోసా సాగు భూములను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 26 నుండి సాగు భూములకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య, వ్యవసాయ అధికారి రాజేష్, ఆర్ఐ సందీప్ ఏఈఓలు నవీన్, విఠల్ రావు, అమృత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 38 చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. సీఎం సహాయం నిధి కింద పెట్టుకున్న బాధితులకు మంజూరైన మొత్తం పదిహేను లక్షల 50 ఒక్కవేల రూపాయలు, 38 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, కాంగ్రెస్ నాయకులు చెన్నప్ప, చంద్రశేఖర్, ప్రభు, సదానందం, మాజీ ఎంపీటీసీ విట్టల్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, సురేష్, విట్టల్ రెడ్డి, బేతయ్య, విఠల్, జైపాల్, తదితరులున్నారు.

## సర్వైడౌన్ వారం రోజులుగా నిలిచిపోయి ధరణి

**ప్రజాపక్షం/రేగోడ్:** మండలం లోని గత వారం రోజులనుండి ధరణి సర్వైడౌన్ వుండడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ధరణి స్థానంలో భూభారతి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తుంన్న ప్రయత్నమే సర్వర్ స్లో కావాడానికి కారణమని అధికారులు చెబుతున్నారు భూమి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ల సర్వర్ రాకపోవడంతో వేచి చూసి వెళ్ళిపోతున్నామన్ని రైతులు తెలిపారు భూమి రిజిస్ట్రేషన్ కోసం దూరం ప్రాంతాల నుంచి వచ్చేవారు ఇబ్బందులకు గురవుతున్నారు సర్వర్ సమస్యలు ఉండడం వల్ల రిజిస్ట్రేషన్లు ఆలస్యంగా అవుతున్నాయన్ని సబ్ రిజిస్ట్రేషన్ మల్లేష్ ఆపరేటర్ తెలిపారు

## సైబర్ నేరాల పట్ల ఆప్రవక్తగా ఉండాలి ఎస్సై పోచయ్య



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల లో గాంధీ చౌక్ వద్ద ఎస్సై పోచయ్య సమావేశం నిర్వహించారు మద్యం వాహనం వెహికల్ సీజ్ చేస్తామని అన్నారు అనంతరం అయన మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వహనదారులకు అవగాహగన సదస్సు నిర్వహించారు వాహనదారులు హెల్మెట్ ధరించాలని పత్రాలను వెంట పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని నెంబర్ ప్లేట్లు లేని వాహనాల పై చర్యలు తీసుకుంటామని సూచించారు సైబర్ నేరాల పట్ల ఆప్రవక్తగా ఉండాలి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపి చెప్పవద్దని గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు మేనేజర్ అంటూ కాల్ చేస్తున్నారని వాళ్లకు ఓటిపి చెప్పవద్దని సూచించారు ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు



## బడి మానేసిన పిల్లలపై సర్వే

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని పలు గ్రామాలలో బడి మానేసిన పిల్లలపై క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సీఆర్‌పీ పుట్టస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం బడిబయటి పిల్లల గుర్తింపు సర్వే డోర్ టు డోర్‌లో భాగంగా వడ్డెల కాలనీలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్వేలో 6 నుండి 14 సంవత్సరాలలోపు ఒకరిని, 15 నుండి 19 సంవత్సరాలలోపు ఒకరిని బడిబయట పిల్లలుగా గుర్తించడం జరిగిందన్నారు. కావున బడిమానేసిన పిల్లల వివరాలను తల్లిదండ్రులు నమోదు చేయించాలని, 10, ఇంటర్ మధ్యలో మానివేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌లో నమోదుకావచ్చన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ప్రసాద్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల ఆర్యవైశ్య సంం అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన చారగొండ్ల ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికవడంతో శుక్రవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ప్రసాద్‌కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మండల ఆర్యవై శ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా నని, ఈ పదవిలో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. తన నియామకానికి సహ కరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రవీందర్, గజ్జి సంతోష్ కుమార్, బోనగిరి కృష్ణమూర్తి, రవీందర్, జగదీష్, నాగమళ్ల సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, సాగర్, రాంబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్‌ను శుక్రవారం టేకుమట్ల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీటీసీ ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బందెల నరేష్, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, పొన్నం చంద్రయ్య, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, చదువు మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి, టేకుమట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి, గిరవెన భాస్కర్, పెర్కారి నర్సింగరావు, రామకృష్ణ గౌడ్, ప్రభాకర్ రావు, గువ్వాడి లక్ష్మణ్, మహేష్, రాజయ్య, మహేందర్ కట్ల శ్రీనివాస్, చిలుకాని శంకర్, నూనేటి కుమార్, పెసరు ప్రకాష్ పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్ష పదవి బిసీకి దక్కేనా...

* అవకాశం కోసం ఎదురుచూస్తున్న అంబటి బాలేష్,బైరి శంకర్





**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ సంస్థాగతంగా బలోపేతం కావడానికి బూత్ కమిటీలు,మండల కమిటీలను నియమిస్తుంది. త్వరలో జిల్లా కమిటీలను కూడా నియామకం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి మెదక్ నుండి ప్రత్యేక సిద్దిపేట జిల్లా వరకు సుమారు గత 30 సంవత్సరాల నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వంగ రాంచంద్రారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,బుచ్చిరెడ్డిలు ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కొనసాగినారు. 2016లో ప్రత్యేక సిద్దిపేట జిల్లా ఏర్పడిన తర్వాత నరోత్తరెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డి,మోహన్‌రెడ్డిలు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. బిజెపి పార్టీ బిసీలకు పెద్ద పీట వేస్తుందని కేంద్రనాయకులు పలు సందర్భాల్లో మాట్లాడుతారు కానీ చేతుల్లోకి వచ్చే సరికి బిసీలకు న్యాయం చేయడంలో విఫలమైందని చెప్పవచ్చుని కార్యకర్తలు,నాయకులు అనుకుంటున్నారు. అలాగే గతంలో జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన దూది శ్రీకాంత్‌రెడ్డి, ప్రస్తుతం కొనసాగుతున్న మోహన్‌రెడ్డిలు కూడా జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. త్వరలో స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్ష పదవి బిసీ నాయకునికి కేటాయిస్తుందేమో ఆశిద్దాం.

## కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను తిప్పికొట్టండి-సీపీఎం




**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్రంలో బీజేపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలుచేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతో హిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తుందని సీపీఎం పార్టి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్ అన్నారు. ఈనెల 25 నుండి 28వ తేదీలలో సంగారెడ్డిలో జరుగు సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను మండల కేంద్రంలోని ఐలమ్మ భవనంలో శుక్రవారం వారు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సీపీఎం నాల్గవ రాష్ట్ర మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వ్యతిరేక విధానాలపై పలు తీర్మాణాలు చేసి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అహల్య, సీపీఎం జిల్లా కార్యర్శి కనకారెడ్డి, రాజు, రమేష్, సోమయ్య, యాదగిరి, శేఖర్, గోపి, ప్రకాశ్, రమేష్, చందు నాయక్, సోమన్న, విజేందర్, నరేందర్, ఉపేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆయన పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల సమాచారం సేకరణ, ఆన్‌లైన్ విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇతర ప్రజా సంక్షేమ పథకాల అమలులో అందరు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. అధికారులు పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన జాబితాను సిద్ధం చేసి పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### ఆర్‌ఎన్‌ఆర్ కమిషనర్ టి వినయ్‌కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు చేస్తున్న సర్వే సమగ్రంగా ఉండాలని, ఆర్‌ఎన్‌ఆర్ (కమిషనర్ ఆఫ్ రిహాబిలిటేషన్, అండ్ రీ సెటిల్మెంట్) కమిషనర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మం డల కేంద్రంలోని గుట్ట పరిసరాలలో నివాసం ఉంటున్న లబ్దిదారుల ఇండ్లలో అధికారులు సర్వే చేస్తుండగా అదన పు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి వినయ్‌కృష్ణారెడ్డి తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాల్సిందేనని, లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇం దిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు కూడా నిరుపేదలకు చెందేలా అధి కారులు సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఆయ న వెంట డీఆర్డీవో పీడీ వసంత, డీఎస్‌వో సరస్వతి, తహశి ల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, హౌసింగ్ డీఈ సాయిరాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాలచారి, ఎంపీవో రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ గౌరవ యాత్రను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ,రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అయ్యూబొద్దీన్ శుక్రవారం ప్రకటనలో కోరారు.ఈ నెల 19 న మానుకోటలో నిర్వహించే తెలంగాణ ఆత్మ గౌరవ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ రావు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య ఇచ్చిన పిలుపు మేరకు మండలం నుండి ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఉద్యమకారులంతా ఏకమై తమ డిమాండ్లను సాధించే దిశగా నిర్వహించే ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా అనంతారం శ్రీ వెకటేశ్వర స్వామి ఆలయం నుండి మానుకోట అమరవీరుల స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 19 న చలో మానుకోటకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉద్యమకారుల ఫోరం ఆదేశాల మేరకు ఉద్యమకారులంతా ఒక్కటిగా ఐకమత్యంతో మానుకోటకు తరలివెళి విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమ ద్రోహులైనవారిని పొలిమేరలు దాటే వరకు వెంటాడి తరిమి కొట్టిన ఉద్యమ వీరులను సన్మానించి ఉద్యమ రాళ్లను ముద్దాడి అదే స్పూర్తితో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధిద్దామని తెలిపారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే లోకల్ కోర్ట్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే లోకల్ కోర్టును నిర్వహించడం జరుగుతుందని పీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ వేణుగోపాల చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ ఏఈ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటుచేయగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల నుండి వచ్చిన పది సమస్యలను తక్ష ణమే పరిష్కరించమని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్నా సంబంధిత ఏఈల దృష్టికి తేవాలన్నారు. క్లిష్టమైన సమస్యలు ఉంటే వినియోగదారుల ఫోరం దృష్టికి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ డీఈ గణేష్, ఎస్ఏఓ జయరాజ్, ఘనపూర్ డీఈ వైరాంబాబు, వినియోగదారుల ఫోరం సభ్యులు రమేష్, చరణ్ దాస్, రామారావు, ఏడీఈ రణదీర్‌రెడ్డి, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## నారబోయిన గూడెంలో ముగిసిన కబడ్డి క్రీడా పోటీలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** సేవాలాల్ సేన మండల కమిటి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా మండలంలోని నారబోయిన గూడెం గ్రామ పంచాయితి పరిధిలోని నల్లిగాని తండాలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కబడ్డి పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య, 4వ బెటాలియన్ పీటీసీ సీఐ కాశిరాం, టిడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌నాయక్‌లు హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి చెన్నూరు, రెండో బహుమతి వావిలాల, మూడవ బహుమతి పాలకుర్తి, నాలుగో బహుమతి ఈరవెన్ను, ఐదవ బహుమతి నల్లిగాని తండా క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు కున్‌సోతు ప్రవీణ్ నాయక్, బానోతు శ్యామ్, సతీష్, హుస్సేన్, శ్రీధర్, ప్రవీణ్, మంగ్యా, యాకన్న, సంజు, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవరెడ్డిపేట చలి వాగు బ్రిడ్జి దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి నడిపే వాహనదారులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపరాదని నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎస్సై వెంట హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శబరిమలకు అయ్యప్పస్వాములు

**ప్రజాపక్షం–జనగామ ప్రతినిధి:** శబరిమలకు వెళ్తున్న అయ్యప్పస్వాములు సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. జ్యోతి ధర్శణం కోసం వెళ్లినవారు కొందరైతే జ్యోతి అనంతరం వెళ్లెవారి సంఖ్య కూడా అధికంగానే ఉంది. శుక్రవారం జనగామ నుండి భారీ సంఖ్యలో అయ్యప్పస్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. జనగామ జిల్లా కేంద్రంలోని బానాపురం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నుండి సుమారు 30 మందికి పైగా మాలాదారులు శబరిమలకు వెళ్లారు. వీరు ఇరుముడి కట్టుకొని పూజల అనంతరం వెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ ఛైర్మన్ రామని శ్రీనివాస్, గురు స్వాములు ఓరుగంటి సతీష్‌కుమార్, కొల్లూరి ఆనందం, గట్టు దామోదర్, చెంచారపు వరదారెడ్డి, రాజేంద్రప్రసాద్, హరిచందర్ తదితరులు ఉన్నారు.